యల్లుడును యిచ్చుట శేయనింతునను, పతిసేవ జేయుటలో భంగము రానీయకుము అని తనతండ్రితో జెప్పి లోనికి పోయి భర్తచరణముల నొత్తుచుండెను. యింతలో నారద ప్రేరితుండై చంద్రముఖి భర్తయిచ్చటికి వచ్చెను. రావలదనిన్ని, వచ్చిన పరిభవింప బడుదువనిన్ని, నీవేషములు నీ చద్మచరములు, యిశ్రీకృష్ణమాయలు నాదగ్గరే నటయ్యా! అని అర్ధ చంద్రప్రయోగము చేసెను. "కాదయ్యా నేను నీయల్లుడనని యెంతచెప్పినను, నాయల్లుడు యింటిలో నుండగా నీవివేషమున వచ్చుటనే నెరుంగనా యని ఒకటికొట్టెను. యింటిలో నున్నవాడు నీయల్లుడు కాడు కావలెనంటే చూచుకోమని అనెను. కొంతఅనుమానము పై లోనికి పోయిచూచెను, లోన అల్లుడు పలహారముచేయుచున్నాడు. ఇదియేమివింతయని చంద్రముఖి నడుగ ఆమెయు తెల్లబోయి మినుములు నమలుచు బొట్టనవ్రేలు నేలరాయు చుండెను. నాభార్యయంటూ యిరువ్వరు యేకస్వరూపులు దెబ్బలాడజొచ్చిరి. ఇంతలో "కదలదు నీసంకల్పములేనిది" అంటూ మహతీమ్రోయిస్తూ నారదుడు వచ్చాడు. అందరూ నమస్కరించారు. చంద్రముఖి! యిదియేమివింత యిరువ్వరును యేకరూపముతో నున్నారు. యిందులో నీభర్త యెవరు! అని ప్రశ్నించెను. దేవా ఆశ్చర్యముగానున్నది. నన్ను పరీక్షింప పరమేశ్వరుడు పూనుకొనెనేమో నాకేది తెలవు తామేవచింపు డనెను. పరమ జారిణియని నీవెవరిని దూషించితో యట్టిరాధా సాధ్విని వేడిన నీభర్తను చూపించగలదనెను. అంత అందరును రాధదగ్గరకు పోయిరి. తప్పుమన్నించి నా నాథుని నాకు చూపింపుమని పాదములపై బడి చంద్రముఖి వేడుకొనెను. "తోడనే రాధ పతివ్రతకు, పరనింద, ఆత్మస్తుతి, మనోగర్వము, కూడదని బోధించి ఆధ్యాత్మికంగా నట్టిదుర్గణములు విసర్జించి కండ్లుమూసుకొనిన యిందులో మాయవేషమున నున్నవాడు స్వరూపము పొందుననెను. చంద్రముఖి అట్లొనరింప శ్రీకృష్ణుడు మాయా రూపమువీడి సాక్షాత్కరించి పతివ్రతాతత్వము బోధించి రాధతో అంతర్ధానమాయెను. నారదుడునవ్వుచు నిష్క్రమించెను.

(నిర్గర్వసాధ్వీ మణుల కంకితం)

# కర్మఫలము.

కాకరపర్తి విశ్వనాథరావు

కేశవుడు బిఏప్యాసయి పదిహేనురోజులయినది. కాలేజివదలి యింటికి వచ్చినాడు కాని ఆవేళవిమాతోచుటలేదు. అందుచేత తనగదిలో కూర్చొని ఆలోచిస్తూవున్నాడు. నేను ప్యాసయినందుకు ఫలితమేమిటంటే నవనాగరికతలేని పిల్లని పెండ్లిఆడుట. పల్లిటూరిపిల్లని పెండ్లిఆడుతే పదిమంది స్నేహితులు పకాయించి నవ్వుతారు. మాతండ్రి పూర్వాచార పరాయణుడు యిప్పటి నవనాగరికపు ఫేషను ఏమీనచ్చదు తనవలెనే గోష్పాదమంతజుట్టు బిళ్ళ పంచికట్టు పైన ధోవతి మొదలైనవి ఎక్కువయిష్టం. నన్ను చూచినప్పుడెల్ల కిరస్తానివాడిలాగ మాబాగా తయారయావు ఆగూడకట్టేమిటి? ఆక్రాపింగేమిటి ఆ మీసం సగం గొరిగింపేమిటంటూ మండిపడేవాడు మానాన్న. అందులో నేను కాలేజీనుంచి వచ్చినప్పటినుంచీ, మానాన్నకూ నాకూ నవా

482

లక్షగ్రంథం అయింది లెండి మానాన్న వుద్దేశం ఒకపల్లెటూరిలో వున్న చిన్నభొట్ల వీరయ్యగారి పుత్రికనిచ్చి వివాహం చేయుటకు నిశ్చయించి నారు మాటలుకూడా జరిగినవి కాని నాకుమాత్రం ఆ అనాగరికతకల పిల్లని పెండ్లిచేసుకొనుటకు మనస్కరించలేదు. ఇంతలో నాస్నేహితుడు శంకరంవచ్చాడు అప్పుడు నేనుఅలో మిష్టర్ కూర్చో విశేషములేమిటన్నాను.

శంక—ఒరేకేశవా! నీమేరేజెప్పుడురా? అని అడిగినాడు నేను ఒరేయి ఆమాటజ్ఞాపకమునకు తేవద్దు విద్యావిహీనురాలగు ఆపిల్లను పెండ్లాడుటకంటె భీష్మునివలె నుండుటమంచిది.

శంకరం—ఒరేయి నీమనస్సంతా ఆమురళి మీదపోయిందిరా. అన్యజాతిపిల్లను అందులో విద్యాధికురాలైన ఆమురళినిమాత్రము మేరేజ చేసుకోటం నాయిష్టంకాదు. ఎందుకంటే చదువుకున్నపిల్లకు స్వాతంత్ర్యము ఎక్కువ.

కేశ—ఒరేయి శంకరం నీయూహసరియైనది కాదు చదువుకున్న పిల్లకు విద్యావిహీనురాలుకు చాలా భేదమున్నది.

శంక—ఏమిటా భేదం.

కేశ—చదువుకున్న పిల్ల ప్రేమవేరు పల్లెటూరిపిల్లప్రేమవేరు.

శంక—కేశవా! నీయూహ సరియైనదే నిజము పల్లెటూరిపిల్లకు నిష్కల్మషమైన ప్రేమ తప్ప కపటప్రేమచేతగాదు. మేమిల్లా మాట్లాడుతూవుండగా అపరబ్రహ్మవతారం లాగ తయారయాడు గదిలోనికి సుబ్రహ్మణ్యశాస్త్రి. ఆయనే లెండి కేశవుని తండ్రి. సుబ్రహ్మశాస్త్రి కోపముతో ఒరేయి కేశవా ఎంతపనిచేసేవురా దుర్మార్గుడా బ్రాహ్మణ్యం తగలవేసి దిక్కుమాలిన యింగ్లీషు చదివినందుకు ఫలితం అనుభవించెదవులే, మూర్ఖా నాయింటినుండి యిప్పుడే లేచిపొమ్మని అనుచు చరచర కేశవుని పెట్టెవగైరావీధిలోనికి విసరివైచెను.

కేశవుడు కోపముతో నాయనా నేను ప్రేమించిన కన్యక క్రైస్తవస్త్రీ యైనప్పటికీ నాప్రేమ దానియందు లగ్నమైనది గనుకనే నిప్పుడే యిల్లు విడిచి పోవుచున్నాను. శంకరంనే నామురళిని మొన్న ఆదివారంరోజున చర్చిలో యథావిధిగ పెండ్లిఆడితిని కనుకనే నిప్పటివరకు ఎవరితో చెప్పలేదు. యీమాట గేజిటిలోచూచి మానాన్న కోపపడుతున్నాడు బ్రదర్ గుడ్ బై అనివెడలి పోయాడు కేశవుడు. శంకరుడు కుర్చీలో పండుకొని హిందూపేపరు చదువుకొనుచున్నాడు. ఇంతలో ఒకపోష్టు జవాను ఒకకవరుతెచ్చి శంకరమునకు ఇచ్చి వెడలిపోయెను. శంకరం అదివిప్పి చదివెను. అందులో యిట్లున్నది, శంకరం నీస్నేహితుడు కేశవుడు, బ్రదర్ నేను యిల్లువెడలి పదిసంవత్సరములు అయినది. నేను మురళి కొద్దికాలం సుఖముగానే యుంటిమి. కాని యీమధ్య మాయింటికి ఒకస్నేహితుడు వస్తూవుండేవాడు. తరచు మురళితో మాట్లాడుతూ వుండేవాడు. కానినాకు చాలా అయిష్టంగా వుండేది. నేనేమి చేయను. చొరవచేసి ఒకరోజున మురళితో మురళీ నీ వాయువకుని తో సంభాషించుట మంచిపనికాదు అంటిని. మీకుయిష్టము లేకపోతే యిప్పుడే విడాకులు యిచ్చి వేయుచున్నాను. అనిచెప్పి ఆ యువకునితో మెడ్రాసు వెడలి పోయినది. నాకూ మురళికీ పుట్టిన మూడు సంవత్సరముల పిల్లను కూడా వదలివేసినది. సోదరాబుద్ధి వచ్చినది. భగవత్సమానులగు తండ్రిమాటకాదనినందుకు కర్మఫలము అనుభవించితిని. నేనుయిప్పుడు కులభ్రష్టుడనై తిని చనిపోవుట మంచిదని ఆలోచించి కొం

483

చము విషము కాఫీలో కలిపి నాపిల్లకు త్రాగించితిని. నేనుకూడా త్రాగితిని. నాపిల్లచనిపోయినది. నేనుకూడా జనరలీ ఆస్పటలలో మరణమునకు సిద్ధముగా నునాను. కొంచమునేపటిలో నీకీవుత్తరం వ్రాసి ముగించితిని. నీస్నేహితుడు కేశవుడు. నేనావుత్తరం చదవగానే సైకిలుమీద కంగారుతో ఆస్పటలకు వెళ్లితిని కాని లాభములేకపోయెను. అప్పటి కప్పుడే కేశవుడు చనిపోయెను.

నేనువిచారముతో యింటికివచ్చి నాకుర్చీలో కూర్చొని ఏమియుతోచక హిందూపేపరు తిరుగవేయుచుంటిని ఒకవైపునపెద్ద అక్షరములతో ముఠళీసుందరములకు మెడ్రాసులో సెకండు మేరేజీ అయినది నేనప్పుడు ఆశ్చర్యపడితిని. పశ్చాత్తాపపడజొచ్చితిని.

# నా హాలిడే లైఫ్

పసుపర్తి పార్వతీశం,

మావూరు పల్లెటూరుకాకుండా, పట్నవాసంకాకుండా మధ్యరకంగావుంది. స్కూలుఫైనలుపరిక్ష పేపర్లన్నీ బాగావ్రాసి సెలవల్లో మావూరికివచ్చేసేను. నాడియర్ ఫ్రెండు మోహన్ని కలుసుకుని చాలారోజులైంది. వాడిదగ్గరనుంచివిశేషాలేమీ తెలియటంలేదు. చదువుకునేటైంలో మావాడిస్టడీ రూములో కేరంబోర్డుకి, ప్లేయింగుకార్డ్సుకి లోపంలేదు. రోజూ పదిమంది తక్కువకాకుండావుండేవారు స్నేహితులు, యీసంగతులన్నీ జ్ఞాపకంవచ్చేయి. స్మోకింగు మానేసి రెండునెల్లెలాఅయిందో నాకే తెలియదు. అక్కడివేషాలన్నీ మానేసి పిల్లిలాగున్నా నింటిదగ్గిర.

మానాన్నగారు పూర్వకాలపు మనిషి. బహు చాదస్తుడు. కాఫీతాగడంకూడా మానిపించేసేరు. పంట్లాములు, గూడకట్లూ అంటే సుతలంయిష్టంలేదు. యింక యేమంటారయ్యా అంటే, ఏకరకాల హెయిరాయిల్సుతో పెంచిన జుట్టు తీయించేసి పిలకుంచాలట? బోలెడుడబ్బు తగలేసి కుట్టించుకున్న పంట్లాములవతలవారేసి, బిళ్ళగోచీతోటి పంచికట్టాలట, పొద్దున్నా సాయంత్రింకూడా సంధ్యావందనం చెయ్యాలట. యివన్నీ చెవుతూంటే నాకూరికే ఒళ్ళుమండి కొడదామా అన్నంతకోపం వచ్చింది. కాని పెద్దవారని వూరుకున్నాను. యీవిధంగా యింట్లో సతనిత్యం దెబ్బలాటలు జరుగుతున్నాయి. మా అమ్మ ధర్మమా అని ఏదో ఎస్. ఎస్. ఎల్. సి. దాకా యీడ్చేను.

యింట్లోకి నామేనల్లుడు రామం ఒకమాటం దర్శి చూతామనివచ్చేడు. దేముడులాగ వచ్చేవురాబాబూ కాలక్షేపం అవడానికని, రోజూ జరుగుతూండే ఫార్సులన్నీ ఒకరోజున పొలాల్లో కిషికారెత్తూ ఏకరువెట్టేను. „నాన్సెన్సు! వట్టిబూటురా తాతయ్య! అతని మాటలాట్టే కేర్ చెయ్యకన్నాడు రామం.

నేనూ మారామం సాపాటుచేసి సావిట్లో తమలపాకు లేసుకుంటూ కూర్చున్నాం. పిచ్చాపాటీ మాట్లాడుతూ యింతట్లోకి తలుపు చప్పుడైంది.

„ఏమండోయి!"

"..............."

„అప్పయ్యదీక్షితులుగారూ!"